తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
13 ఆగస్టు 2025
పేజీలు : 12



# గణపయ్యా.. ఇందేంటయ్యా..!

- ప్రత్యేక దర్శనాలకు అధిక ప్రాధాన్యం..!
- ఉచిత దర్శనానికి మొక్కుబడిగా సౌకర్యాలు
- ట్రస్ట్ నిర్వాహకుల అలసత్వంతో భక్తుల అగచాట్లు
- తోపులాట, తొక్కిసలాటతో భక్తుల నరకయాతన




సంక టలను తొలగించుకునేందుకు పవిత్ర శ్రావణ మాసం, అంగారక సంకటహర చతుర్థి పర్వదినాన గణపయ్యను దర్శించుకు నేందుకు వేలాది భక్తులు తరలివస్తే తోపులాట, తొక్కిసలా టతో భక్తులు నరకయాతను అనుభవిం చారు. ట్రస్టు నిర్వాహకుల నిర్వహణ లేమి కారణం గా భక్తులు చేసేది లేక గంటల తరబడి క్యూలో నిలబడి తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వంద లాది పోలీసులు, ట్రస్టు నిర్వాహకులున్న గణనాథు న్ని దర్శించుకునేందుకు భక్తులకు పాట్లు తప్పలేదు.

**న్యాల్ కల్, ఆగస్టు 12, (జనం సాక్షి) :**
**కొరవడిన నిర్వహణ లేమి..**
సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామ శివారులోని ప్రఖ్యాత స్వయంభు శ్రీ సిద్ధి వినాయక క్షేత్రంలో ప్రతి నెల పౌర్ణమి తర్వాత వచ్చే నాలుగవ రోజున సంకటహర చతుర్థిగా, ప్రత్యేకంగా మంగళవారం మాత్రమే వచ్చే చతుర్థిని అంగారక చతుర్థిగా జరుపుకుంటారు. ఈ ఏడాదిలో.. ప్రధానంగా శ్రావణ మాసంలో మంగళవారం రోజున అంగారక చతుర్థి రావడం పట్ల ట్రస్టు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేసి ప్రచారం సైతం నిర్వహించారు. ఐతే రూ:300, రూ:100 దర్శనానికి ప్రత్యేకంగా రెండు, రూ:50 లకు ఒక మార్గం ద్వారా దర్శించుకునేందుకు ఏర్పాటు చేశారు. వేలాదిగా తరలివచ్చిన పాద యాత్ర భక్తులు, ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులకు కేవలం ఒకే మార్గాన్ని ఏర్పాటు చేశారు. దర్శనం మధ్యలో వీవీఐపీ లకు బదులుగా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులకు ప్రత్యేక దర్శనం కోసం అధిక ప్రాధాన్యం ఇవ్వడం మూలంగానే తోపులాట, తొక్కిసలాటతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యామని పాదయాత్రగా తరలివచ్చిన పలువురు భక్తులు, సాధారణ భక్తులు.. నిర్వహణ కొరవడిన కారణంగానే గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చిందని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా మహిళలు, వృద్ధులు, దివ్యాం గులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యా రు. ఉదయం 11 గంటల అనంతరం భక్తులు వేల సంఖ్యలో దర్శన కోసం తరలివచ్చారు.

మిగతా 3లో..





# విధులకు హాజరు కాని డాక్టర్లపై కఠిన చర్యలు

- నాణ్యత ప్రమాణాలతో వైద్యం అందించండి
- ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి)**
ప్రభుత్వాసుపత్రిలో విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య హెచ్చరించారు. మంగళవారం సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం సమయంలో ఎటు వంటి ముందస్తు సమాచారం ఇవ్వకుం డా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవే శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమ యానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయో మెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశా లు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, రోగు లకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై

మిగతా 2లో..

# నిండికుండలా.. గాధిర్యాల్ కొత్తచెరువు

- పల్లెల్లో జోరుగా వరినాట్లు



పొంగిపొర్లుతున్న గాధిర్యాల్ చెరువు

**మహమ్మదాబాద్ /గండిడ్,ఆగస్టు 12 (జనంసాక్షి)**
కురుస్తున్న వర్షాలకు చెరువులో వాగులు కుంటలు డ్యామ్ లు నిండుకుండల పొంగి పొర్లుతున్నాయి. మంగళవారం గాధిర్యాల్ మంగంపేట గ్రామాలలో చెరువులు నిండి నీరు ప్రవహిస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో చెరువులు నిండుకుం డలా పొంగిపొర్రుతున్నాయి. ఈసం దర్భం గా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు బాగా కురిసి చెరువులు నిండి పంటలు బాగా పండితే రైతులు ఎలాంటి నష్టాలకు గురికాకుండా లాభాలు వస్తాయని స్థానిక రైతులు తెలియజేశారు.

## వరిపంట ఒక ఎకరాకు పెట్టుబడి

- టీ.శ్రీనివాస్.గాధిర్యాల్ గ్రామం.



పంటలకు సరైన సమయంలో ఎరువులు చెల్లి పంటలను కలుపుతీస్తే పంటలు బాగా పండి ఆదాయం వచ్చే సూచ నలు ఉన్నాయి. ఒక ఎకరా వరి పంటకు సుమారు రూ. 25000 ఖర్చు అవుతుందికంది. జొన్న మొక్క జొన్న పంటల కంటే వరిపంటకు మొత్తం పెట్టుబడితో కలిపి ఎకరాకు 40,000 ఆదా యం వస్తుంది స్థానిక రైతు తెలియజేశారు.

నేను మంత్రిని మాట్లాడుతున్నా

# మీ బిడ్డను చూసిపోండి



- చిన్నారి తల్లిదండ్రులకు
- ఫోన్ చేసిన జూపల్లి కృష్ణారావు
- తల్లింద్రులపై బెంగతో ఉన్న విద్యార్థిని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రి
- గురుకుల పాఠశాలల
- ఆకస్మికంగా తనిఖీ

మిగతా12లో

# రాజీవ్ గాంధీ సద్భావన సందేశం ప్రతిఒక్కరి హృదయంలో నిలిచిపోవాలి

- మంత్రి డా. వాకిటి శ్రీహరి - ఘనంగా రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర



**మక్తల్, ఆగస్టు 12 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లాలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో నిర్వహించిన సద్భావన జ్యోతి యాత్రకు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం కర్ణాటకలోని రాయచూరు నుంచి ప్రారంభమైన ఈ యాత్ర కృష్ణ బ్రిడ్జ్ మీదుగా నారాయణపేట జిల్లాలోకి ప్రవేశించింది. రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సద్భావన సందేశం దేశంలోని ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచిపోవాలని ఆకాంక్షిం చారు. దేశ సమైక్యత,

మిగతా 3లో..



## 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణ పేట జిల్లాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణను ఈ నెల 18 నుంచి నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా సర్వే అధికారి గిరిధర్ మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలి పారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవ పత్రాలతో పాటు ఒక జిరాక్స్ సెట్, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్‌తో నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా (స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్)కు ఈ నెల 18న ఉదయం 11 గంటల వరకు చేరుకోవాలని జిల్లా సర్వేయర్ గిరిధర్

## విధులకు హాజరు కాని డాక్టర్లపై కఠిన చర్యలు





రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా, రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజ నం సమయానికి అందేలా చూడాలని సిబ్బం దికి సూచించారు. ఈ సందర్భంగా పేషెం ట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అం దుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందు బాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసు పత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపా లు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడు తున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్ అధికారిణి లక్ష్మి, మునిసిపల్ కమిషనర్ ఉమ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీపూరం- కల్వాల్ గ్రామాల మధ్య వంతెనను వెంటనే నిర్మించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ మహారాజ్



**నర్వ ఆగస్టు 12(జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో గల శ్రీపూరం- కల్వాల్ గ్రామాల మార్గమధ్యలో ఉన్నటువంటి వంతెనను వెంటనే నిర్మించాలని దర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ మహారాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీపూరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కల్వాల్ సత్యారం కొండాదొడ్డి, బూత్పూర్ ముష్టి పల్లి పలు గ్రామాల నుండి విద్యార్థులు చదువు కోవడానికి వస్తారని, వానాకాలం వచ్చిందంటే ఇక అంతే కొద్దిపాటి వాన పడిన వంతెనపై నీరు వచ్చిందంటే మూడు నాలుగు రోజులపాటు రాకపోకలు నిలిచి పోతున్నాయన్నారు. సీపూర్ కల్వల్ గ్రామాల మార్గమధ్యలో ఉన్నటువంటి వంతెనను వెంటనే నిర్మించాలన్నారు. సీపూర్ మరియు కల్వల్ గ్రామాల మధ్యలో ఉన్నటువంటి వంతెనను నిర్మించాలని, గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నడంతో పెద్ద ఎత్తున వరదలు రావడం వలన వాగులు వంకలు పొం గుతున్నాడంతో పెద్ద ఎత్తున వరదలు రావడం ద్వారా గ్రామ ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతోం దన్నారు. అదేవిధంగా కల్వల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వంతెనకు సమీపంలో ఉండడంతో విద్యార్థులకు కూడా పాఠశాలకు చదువుకోవడాని కి కూడా అంతరాయంగా మారింది ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని యుద్ధం యుద్ధప్రాతిపాదికన వంతెనను నిర్మించి సీపూర్, కల్వల గ్రామం ప్రజల సమస్యను పరిష్కరి ంచాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేకపోయింది, ఈసారైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల వాహనదారుల ప్రజల పరిస్థితిని గమనించి కొత్త వంతెనను నిర్మించాలని ధర్మ సమాజ పార్టీ,నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ మహారాజ్ ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**చిలప్ చేడ్,12ఆగస్టు జనంసాక్షి :** మండలంలోని బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు చేసిన ఎస్సై నర్సింలు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ హైదరా బాద్‌లోని పెద్దమ్మ తల్లి గుడిని కూల్చివేతను నిరసిస్తూ మంగళవారం నాడు హిందూ సంఘాల పిలుపు మేరకు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద కుంకుమచ్చన కార్యక్రమమునకు పిలు పునిచ్చారు. ఇందులో భాగంగా మండల బిజెపి నాయకు లను పోలీ సులు ముందస్తు అరెస్టు చేస్తూ చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. బిజెపి మండల అధ్యక్షులు నగేష్ ,మండల ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ, మండల మాజీ అధ్యక్షులు దశరథ, నాయకులు సత్యం, సంతోష్ కుమార్, తదితరులను తీసుకెళ్లారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**నర్వ ఆగస్టు11(జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో శ్రీపూరం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హులైన పేదలకు మంగళవారం నాడు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, గ్రామపంచాయతీ కార్యదర్శి సమక్షంలో హౌసింగ్ ఎఈ వినయ్, మొదటి విడతలో ఎంపిక అయినటువంటి ఏడుగురు లబ్ధిదారుల సొంత స్థలంలో ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం ముగ్గులు వేశారు. ఇన్ని సంవత్సరాల తర్వాత మా సొంత ఇంటి కల నెరవేరు స్తున్న ఈ ప్రభుత్వానికి లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, సుదర్శన్ గౌడ్ కురుమూర్తి గౌడ్, ఉమారాన్ రాములుగౌడ్, రామకృష్ణ రెడ్డి గొర్ల ఆశన్న, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించాలి

### ఎంఈఓ ఆంజనేయులు



**కొత్తపల్లి ఆగస్టు 12 (జనంసాక్షి)**
కొత్తపల్లి మండలం నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల సమక్షంలో క్రీడా సామాగ్రిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడానిధిలో భాగంగా మంజూరు చేసిన 25వేల రూపాయల క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమ న్నారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో క్రీడా నిధి ద్వారా 25వేల రూపాయలను కేటాయించడము అభినందనీయమన్నారు. ఈ అవకాశాలను క్రీడాకారులు ఉపయోగి ంచుకొని క్రీడలలో రాణించాలన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించబడుతుందని పేర్కొన్నారు. కేటాయించినటువంటి పీరియడ్లో క్రీడా సామాగ్రిని ఉపయోగించుకుని సాధన చేయా లన్నారు. సాధన అనంతరం వాటిని జాగ్రత్త గా చూసుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, వెంకట్ రాములు, భీమ్సేన్, కె. శ్రీనివాస్, ఆనందం, రంగ శ్రీనివాస్, రామకృష్ణ, హనుమంతు, సుజాత, వరలక్ష్మి, పీడీ కతలప్ప, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ జాగరణ ఆధ్వర్యంలో రాఖీ పండగ



**చిలప్ చేడ్, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
మండలంలోని ఫైజాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు రాఖీ పౌర్ణమి పండగను పుర స్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అన్న చెల్లెలు,అక్క తమ్ముళ్ల అనుబంధానికి చాటి చెప్పుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయా లను విద్యార్థులకు తెలియజేస్తూ వీటిని ముందు తరాలకు తీసుకెళ్లే బాధ్యత ఈ తరం వాళ్ళదేనని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని దైవభక్తిని పెంపొందించుకోవాలని ,



పెద్దలపట్ల గౌరవాన్ని కూడా కలిగి ఉండాలని అన్నారు.దేశ సంప్రదాయాలను ఆచారాలను విద్యార్థులతో పంచుకున్న ధర్మ జాగరణ ఖండ ప్రముఖ్ శ్రీకాంత్ గౌడ్ ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా అభివృద్ధి పనులకు మంత్రి శ్రీహరి శ్రీకారం







**మక్తల్, ఆగస్టు 12 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో వివిధ క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి నేడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాకింగ్ ట్రాక్, కోకో, వాలీబాల్, టెన్నిస్ మైదానాలు సహా పలు క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించి అభినందిం చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథ —రిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనీ బాలదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యా.. దేంటయ్యా..!

దాదాపు కిలో మీటర్ మేర వేలాది భక్తులు బారులు తీరారు. గంటల తరబడి క్యూలో నిలబడలేక అసౌకర్యానికి గురైన భక్తులు ఒకరిపై ఒకరు తోచుకుంటూ దూసుకుపోవడంతో.. దర్శన ప్రధాన ముఖద్వారం వద్ద తోపులాట చోటు చేసుకోవడం, పరిస్థితి అధిగమించడంతో ఓ వైపు పోలీసులు, మరోవైపు నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు ఏమీ చేయలేక పోయారు. ట్రస్టు నిర్వాహకులు ప్రత్యేక దర్శనం టోకెన్ల కొనుగోలు పైనే దృష్టి పెడుతున్నారని, పాద యాత్ర, సాధారణ భక్తులకు దర్శనం కల్పించేం దుకు ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని పలువురు మహిళ భక్తులు అసహనం వ్యక్తం చేశారు.

## వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**- బి ఎస్సై అశోక్ బాబు**

**మాగనూర్ (జనం సాక్షి):**
వాహనదారులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకో వాలని ఎస్సై అశోక్ బాబు సూచిం చారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళ వారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ బాబు ఆధ్వ ర్యంలో వాహనాల తనిఖీ లు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియ మాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన దారులు తప్పకుండా రోడ్డు భద్రత నియ మాలు పా టించాలని కోరారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటి సర్టిఫి కెట్లను తప్పకుండా ఉంచుకో వాలని సూచించారు. మద్యం సేవించి వా హనాలు నడపరాదని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహన దారుడు నియమాలను పాటించాలని సూచించారు.




# పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

### జనంసాక్షి వార్తకు స్పందన



**కృష్ణ, ఆగస్టు 12 (జనం సాక్షి):** మండలం పరిధిలో, అధ్వాన్న స్థితిలో గరుజాల పాఠశాల అనే శీర్షికతో మంగళవారం ప్రచురితమైన వార్తకు స్పందనగా ,మండల విద్యాధికారి నిజముద్దీన్ కాంప్లెక్స్,అధికారి కిషోర్ కుమార్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం మూడు గదులలో, రెండు గదులు వినియోగానికి అనుకూలంగా లేవనీ ఈ విషయంపై గత జూన్ మాసంలోనే పాఠశాల సందర్శన సమయంలోనే ప్రధానోపాధ్యా యులు, టీచర్లకు సూచనలు ఇవ్వడం జరిగినదని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న గదులలో తరగతులను నిర్వహించడం కానీ ,మధ్యాహ్నం భోజనం నిర్వాహన గాని, ఆఫీసు కార్యకలాపాలుగాని, నిర్వహించే రాదని సూచించడం జరిగిందన్నారు. సూచనలు కచ్చితంగా పాటించవలసిందిగా తెలియజే యడమైనది భద్రత కారణాల దృష్ట్యా మంచిగా ఉన్న ఒక్క బ్లాక్‌లో, మంచిగా ఉన్నా తరగతి గదిని మాత్రమే బోధనకు, ఇతర పాఠశాల కార్యక్రమా లు నిర్వహించాలనీ ప్రధానోపాధ్యాయులు, టీచర్ల స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగినది అని తెలిపారు. మంగళవారం సందర్శన సందర్భంగా వారు మాట్లాడుతు కూలిపోయే స్థితిలో ఉన్న తరగతి గదులను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించరాదని ఇన్చార్జె ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సంవత్సరం నుంచి కూలిపోయే స్థితిలో ఉన్న తరగతి గదులను బోధన కొరకు లేదా ఇతర పాఠశాల కార్యక్రమాల కొరకు వినియోగించవద్దన్నారు. అలాగే త్వరలో జిల్లా అధికారులకు కూలిపో యే స్థితిలో ఉన్న రెండు తరగతి గదులను కూల్చివేసి విద్యార్థుల భద్రత కోరకు నూతన గదుల నిర్మాణానికి ప్రతిపాదనాలు పంపతున్నట్లూ తెలిపారు.




# ఎర్ర సత్యంకు ఘన నివాళి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతిని నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్ చౌక్,సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఎర్ర సత్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఎర్ర సత్యం బిసి బడుగు వర్గాల ప్రజలకు, ముదిరాజ్‌ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు



నాగరాజ్ సరాఫ్, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,నాయకులు అపి రెడ్డిపల్లి రాము,కే.ఓం ప్రకాష్,కె.భీమయ్య,పళ్ల వెంకట్రాములు,అశోక్, వెంకట్ రాములు,శ్రీనివాస్, పోలేమోని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సద్భావన సందేశం ప్రతిఒక్కరి హృదయంలో నిలిచిపోవాలి

సామరస్యం కోసం కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రకు జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి నాంది పలికారు. కృష్ణ బ్రిడ్జ్ వద్ద స్వాగతం పలికిన అనంతరం భారీ బైక్ ర్యాలీతో జిలాల్పూర్ గ్రామం వరకు యాత్రను కొనసాగించారు. రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర జాతీయ అధ్యక్షు డు దొర్రై, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్ర శెట్టి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## 16న ఉట్టి కొట్టె కార్యక్రమం



**నారాయణపేట ఆగస్ట్ 12 (జనం సాక్షి):**
శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలను ఈనెల 16వ తేది శనివారం సాయంత్రం 5 గంటలకు ఉట్టి కొట్టె వేడుకలు నిర్వహిస్తున్నట్లు చౌక్ బజార్ మిత్రమండలి కన్వీనర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ తెలిపారు. ఉదయం 10గంటలకు సెంటర్ చౌరస్తాలో శ్రీకృష్ణ పర మాత్ముని చిత్రపటానికి పూజలు సాయంత్రం వివిధ పాఠశాలల చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయాని భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన పిడి



**కృష్ణ, ఆగస్టు 12 (జనం సాక్షి):**
కృష్ణ మండలం కున్సి లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను హౌసింగ్ పిడి.శంకర్, ఎ ఈ.ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పనులను పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని పంచాయితీ కార్యదర్శి స్వామినాథ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి.సురేష్,అంజప్ప,శ్రీను,వెంకటయ్య,బడ్డప్పలకు సూచించారు.

# విజయవంతమైన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 12 (జనం సాక్షి):**
భక్తుల పాలిట కల్పతరువు, మంత్రాలయం గురుసార్వభౌమ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు గద్వాలలో గత మూడు రోజులు పాటు ఘనంగా జరిగాయి. గద్వాల పట్టణంలోని భీమ్ నగర్‌లో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో పూర్వారాధన,మధ్యారాదన, ఉత్తరారాధన సందర్భంగా శ్రీ స్వామి వారి బృందావనానికి పంచామృతాభిషేకం,అష్టోత్తర పారాయణము, హస్తోదకం, మంగళహారతులు, రథోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉత్తరారాధన సందర్భంగా పవమాన హెూమం, రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మన్నూరు ప్రహల్లాద చారి పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకునీ మొక్కులు సమర్పించుకున్నారు.





## ఎమ్మెల్యేని కలిసిన జిల్లా ఎస్సీ, బిసి వార్డెన్లు

**మానవపాడు, ఆగస్టు 12 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా అధికారులు ఎస్సీ, బిసి వార్డెన్లు పూలే బోకే ఇచ్చి శాలువాతో ఎమ్మెల్యే విజయుడుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారుల సమావేశంలో వసతి గృహాలలో సమస్యలపై అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కలుగొట్ల పిఎసిఎస్ పర్సన్ ఇంచార్జి చైర్మన్ పుల్లూరు గజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వాంగా రాఘవేంద్ర స్వామి మహారథోత్సవం



**నారాయణపేట ఆగస్ట్ 12 (జనం సాక్షి):** పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఉత్తరారాధనోత్సవాలను పురస్కరించుకొని మహారథోత్సవ వేడుకలు నేత్రపర్వాంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజల తోపాటు సుప్రభాతం నిర్మల్యం పంచామృతాభిషేకం విశేష పుష్పాలంకరణ భజన పల్లకి సేవా మహిళల కోలాట విన్యాసలతో భజన సంకిర్తనల మధ్య మహ రథోత్సవం కనకాభిషేకం మహా నైవేద్యం తీర్థ ప్రసాదవితర్ణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారి, అనిల్ దేశాయి, శ్రీపాద్ జ్యోషి, రఘు ప్రేమ్, అజలపూర్ రాఘవేంద్ర, బీంషన్‌రావ్ శేషు సీతారామరావ్ ధరణి, ధర్, గోపినాథ్, మంజునాథ్, జ్యోషి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రైతు ద్రోహి కాంగ్రెస్ : టిడిపి



**మక్తల్, ఆగస్టు 12 (జనంసాక్షి)**
బోనస్ బోగస్ రైతు ద్రోహి కాంగ్రెస్ అని పాలమూరు పార్లమెంట్ నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వాననక ఎండనక కాంగ్రెస్ పార్టీ మాటనమ్మి నష్టము జరిగిన సన్న రకం వరి పండిస్తే సన్న రకాలకు క్వింటాలుకు 2220 పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. నమ్మిన రైతులు సన్న రకాలను పండించిన నష్టము వాటిల్లిన పంట తూకం రాకపోయినా ప్రభుత్వానికి ఇచ్చారు. మిల్లర్ల తరుగు తీసిన ఎన్నో ఇబ్బందులు గురి చేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ధాన్యాన్ని విక్రయించి మూడు నెలలు పూర్తయిన బోనస్ చెల్లించలేదు. మరో మూడు నెలల్లో వానకాలం పంట కోతకు వస్తుంది. యాసంగి పంటకు, వానకాలం పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తుందో లేదో అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు రకం వరి ధాన్యాన్ని పండించిన తూకాలు అయినా వచ్చేదని రైతులు వాపోతున్నారు. వానకాలము పంటకు పెట్టుబడి లేక వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారస్తులు అధిక వడ్డీకి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వము రైతుల అమ్మిన పంటకు వెంటనే బోనస్ చెల్లించాలి లేని పక్షాన రైతు పక్షపాతిగా తెలుగుదేశం పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి బోనస్ ఇచ్చేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలి

**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి)**
వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులను పరిగణంలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. మంగళ వారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ జీవోలు జారీ చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతనాల సలహా మండళ్లు చేసిన సిఫార్సులను బుట్ట దాఖలు చేశారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీస వేతనాలను పెంచడంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. 2021లో కనీస వేతనాల సలహా మండలి సూచనల మేరకు ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని కానీ యాజమాన్యాల ఒత్తిడితో గెజిట్ చేయకుండా పెండింగ్ లో పెట్టిందని అన్నారు. షెడ్యూల్ పరిశ్రమల కార్మికులు కనీస వేతనాల ఐదు జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల పెద్ద ఎత్తున కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కనీస వేతనాలు సలహా మండలి సూచనలను తీసుకొని 73 రకాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.. హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు..ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సిఐటియు నాయకులు రమేష్, శంకర్, లింగం, మహేష్, నరేష్, మైపాల్, లక్ష్మణ్, ప్రవీణ్, ఎల్లయ్య, సునీత, నర్సమ్మ కార్మికులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జి. మల్లారెడ్డి ఏకగ్రీవం



**తూప్రాన్, ఆగస్టు, 11 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ అధ్యక్షులుగా జి మల్లారెడ్డి ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్ జగదీష్ చంద్ర ,కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. తూప్రాన్ అధ్యక్ష పదవికి జి. మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ముఖ్యంగా పెన్షన్ల మంజూరి, పెంపు కోసం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ ఎన్నికలు సోమవారం ఆ శాఖ భవనంలో ఎన్నికల అధికారి గాలి కుమార్, ఎన్నికల అబ్జర్ వర్ శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల అధ్యక్షులుగా జి. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఎస్సై విద్యాసాగర్, ఫైనాన్స్ సెక్రెటరీ గా జి.నాగభూషణం, అసోసియేట్ ప్రెసిడెంట్ గా శంకరంపేట రాములు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా ఆర్.బిక్షపతి గౌడ్, ఉమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట గా మాజీ జెడ్పీటీసీ నాయిని అండాలమ్మ, సంయుక్త కార్యదర్శి గా ఎం.వి. మధుసూదన్ రావు, ఆర్గనైజింగ్ సెకరేటరిగా .ఉమారాణి, ప్రచార కార్యదర్శిగా మల్లయ్య లను లాంఛనంగా యూనియన్ నియమ నిబంధనలు ప్రకారం నామినేషన్ పత్రాలు సమర్పించగా ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ దాఖలు కాగా నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గాలి కుమార్ ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జీ.మల్లారెడ్డి, ఎస్.విద్యాసాగర్, జీ.నాగభూషణం, ఎస్.రాములు, అర్.బిక్షపతి, నాయిని అండాలమ్మ, ఎం.వి.మధుసూదన్ రావు, ఎన్.ఉమారాణి, జీ. మల్లయ్య, జె. జగదయ్య, కాసుల కిష్టయ్య సార్, పి.రామకృష్ణయ్య, రఘుపతి రెడ్డి, ఎన్.ముత్యాలు, నరసింహారెడ్డి, ఎన్.గోపాల్ రెడ్డి, భీమరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ రెడ్డి**



**శివ్వంపేట ఆగస్ట్ 12 (జనంసాక్షి) :**
మండల పరిధి లోని పాంబండ గ్రామానికి చెందిన కొన్ని దళిత కుటుంబాలు గత 30 సంవత్సరాల క్రితం నుండి అదే గ్రామంలో సర్వేనెంబర్ 128లో బత్తుల వీరయ్య, బండమీదపల్లి, దొడ్ల జశ్వంత్‌ల వద్ద 29 గుంటల భూమిని కొనుగోలు చేసి కబ్జాలో ఉండి, అందులోనే గూడిసెలు నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎరుపుల జానకికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగిందని ఆమె 128 సర్వే నెంబర్‌లో ఇంటి నిర్మాణాన్ని కొనసాగిస్తుండగా అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు, మల్లేష్, దశరథ, చిన్న మల్లేష్, పోచయ్య అనే వ్యక్తులు వచ్చి ఈ భూమి మాది ఈ భూమి పై మీకు ఎటువంటి హక్కులు లేవని, మహిళలు అని చూడకుండా, ఇష్టం వచ్చినట్లు బూతుమాటలుతో పాటు కులం పేరుతో తిడుతూ దాడులు కు పాల్పడ్డారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆ వ్యక్తులపై విచారణ చేపట్టి వెంటనే వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసి వెంటనే వారిని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత కుటుంబాలతో కలిసి ఆందోళనను తీవ్రతరం చేస్తామని మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంఘటనపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నందం, మైసయ్య, భాస్కర్, దశరథ, శేఖర్, వెంకటేష్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి

◆ సిగాచి సంఘటనలు పునరావృతం కాకుడదు ◆ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య






**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి)**
పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని హైరిస్క్ కార్ఖానాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు, కార్మిక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఐలతో పాటు మిగిలిన క్లస్టర్లలో ఇక్కడ ప్రమాదం జరిగిన ఆయా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను తగ్గించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని హై రిస్క్ కర్మాకారాలు సందర్శించి అంచనా వేసే కమిటీ సభ్యులు ఆయా పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు పరిశ్రమ యాజమాన్యం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల లో చేపట్టాల్సిన ప్రతిస్పందన చర్యలపై కార్మికులకు పరిశ్రమల యాజమాన్యానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలోని పరిశ్రమలను ప్రత్యేకంగా క్లస్టర్లుగా విభజించి విపత్తు సంసిద్ధత, రక్షణ ప్రణాళికలు సిద్ధం చేయించినట్లు తెలిపారు.

**భద్రత ప్రమాణాలలో రాజీలేదు..**
జిల్లాలోని పరిశ్రమలు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యకాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు. యజమాన్యాలు అనవసరంగా వేధించద్దని కలెక్టర్ తెలిపారు. చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రమాణాస్థం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్కు వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు.

**రెండు నెలల్లో తనిఖీ ప్రక్రియ పూర్తి**
జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించేలా పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం కొనసాగుతుందన్నారు. ఈ సెన్సిటైజేషన్ డ్రైవ్ కేవలం తనిఖీ మాత్రమే కాకుండా పరిశ్రమలో భద్రత సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

**అన్ని పరిశ్రమలు సీసీటీవీలో తప్పనిసరి**
**- ఎస్పీ పరితోష్ పంకజ్**
జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీల నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. పరిశ్రమల భద్రతలో సిసి టీవీనిగా కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో కేవలం సక్రమంగా పనిచేయాలన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఫుటేజ్‌లో నిల్వ చేయడం ద్వారా ప్రమాదా నివారణ దర్యాప్తులో ఇది సహాయపడుతుందన్నారు. ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె. గౌరీ శంకర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్ వై. మోహన్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జా నాయక్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రముఖ రచయిత్రి, కవి అనిశెట్టి రజిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

మంజీర రచయితల సంఘం నాయకులు

**సిద్దిపేట బ్యూరో ఆగస్టు 12(జనంసాక్షి)**
తెలంగాణ కు చెందిన ప్రముఖ రచయిత్రి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత మరణించారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంజీర రచయితల సంఘం నాయకులు పేర్కొన్నారు. పూర్వ సాహిత్య అకాడమీ చైర్మన్, నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మంజీర రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కే. రంగాచారి, సిద్దెంకి యాదగిరి, అలాజ్ ఫూర్ శ్రీనివాస్, కె. అంజయ్య, తోట అశోక్, పొన్నాల బాలయ్య, భగవాన్ రెడ్డిలు రజిత మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అన్నారు. తెలంగాణ నుండి సమాజం పట్ల ఒక స్పష్టమైన అవగాహన తో బలమైన కవిత్వం రాసిన కవయిత్రి అనిశెట్టి రజిత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం లో ప్రజలపై అమలైన నిర్బంధం..అణిచివేత.. వివక్ష.. అసమానతలకు వ్యతిరేకంగా, స్త్రీలపై అమలైన వివక్షకు వ్యతిరేకంగా రజిత గొప్ప కవిత్వం రాశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం లో భాగస్వామి అయి రాష్ట్రానికి మద్దతుగా మంచి కవిత్వం రాశారు.. వ్యాసాలు రాశారు. కథలు కూడా రాశారు. మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట లో జరిగిన పలు సభలకు హాజరయ్యారని, కవిసమ్మేళనాల్లో కవిత్వం చదివారన్నారు. ఫిబ్రవరి 8,9 తేదీల్లో సిద్దిపేట విపంచి ఆడిటోరియం లో రెండు రోజుల పాటు ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ మహాసభలను రజిత, కాత్యాయని విద్మహే మేడం వేదిక ప్రతినిధులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసభల నిర్వహణ లో భాగస్వామి అయిన నాకు రజిత కమిట్మెంట్.. సాహిత్యం పట్ల ఆమెకు ఉన్న మక్కువ.. మహిళా



రచయిత్రులను తయారు చేయాలనే ఆమె తపన ఎంతగానో నచ్చిందన్నారు. "సాహిత్యం పై అంబేద్కర్ ప్రభావం "అనే అంశం పై ఈ రెండురోజుల జాతీయ సదస్సు గొప్పగా జరిగింది. ఈ సభల నిర్వహణలో రజిత కీలకంగా వ్యవహరించారు. మంచి ప్రసంగం కూడా చేశారు. మరసం కు.. మరసం కవులకు సాహితీ మిత్రులకు రచయిత్రిగా సుపరిచితురాలిగా ఉన్న అనిశెట్టి రజిత మరణం వ్యక్తి గతంగా చాలా బాధ కలిగిస్తున్నది. ఆమె మరణం పట్ల మంజీరా రచయితల సంఘం ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నదన్నారు. ఆమె తన సాహిత్య రచనల ద్వారా సమాజానికి చేసిన సేవలు చిరస్థాయి గా నిలిచి ఉంటాయనీ, . అనిశెట్టి రజితకు జోహార్లు అర్పించారు.



## బహుజనులకు అండగా నిలిచిన వ్యక్తి ఎర్ర సత్యం

**మహబూబ్ నగర్,ఆగస్ట్ 12(జనంసాక్షి):**
బహుజనులకు అండగా నిలిచిన వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అని మాజీ మున్సిపల్ చైర్మన్ బస్వరాజు గౌడ్ అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా భూమిని ఇచ్చి పేదలకు గూడు కల్పించిన గొప్ప నేత ఎర్ర సత్యం అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ముదిరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఇండ్ల నిర్మాణాలు చేపట్టండి : ఏఈ



**పాపన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా చేపట్టాలని ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్‌కి సూచించారు. మంగళవారం పాపన్నపేటలో పంచాయతీ కార్యదర్శి నయీమ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో నిర్మాణ దశలను పరిశీలించారు. మండల కేంద్రంలో 8 ఇండ్లు మొదటి దశ వరకు నిర్మాణం పూర్తి చేయగా, ఇద్దరు లబ్ధిదారులు చాకలి మత్తమాల దుర్గమ్మ,దోసని సువర్ణలకు మొదటి బిల్లు రూ. 1 లక్ష వారి ఖాతాలో జమ అయిందన్నారు. మండల వ్యాప్తంగా 758 ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటి వరకు సుమారు 391 ఇండ్లకు మార్కింగ్ జరిగిందని,పైలెట్ గ్రామం పొడ్చన్ పల్లి తండాలో 9 మందికి తొలి బిల్లు అందిందని ఏఈ తెలిపారు.

## బీమా చెక్కు అందజేత

**కల్హేర్ ఆగస్టు 12 (జనం సాక్షి)**
శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి అందజేశారు. కల్హేర్ మండల పరిధిలోని బిబిపేట్ గ్రామానికి చెందిన మంగలి బాలరాజు మృతి చెందాడు ఆయన రెండు సంవత్సరాలకు ముందు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో రెండు సంవత్సరాలు క్రితం 32,700 ప్రీమియం కట్టి ఇన్సూరెన్స్ తీసుకున్నారు.ప్రమాద వశాత్తూ రెండు నెలల క్రితం మృతి చెందగా ఆయన భార్య మంగలి శివలీలకు రూ. 6,30,000 ప్రమాద బీమా చెక్కుని బీబీపేట్ గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ విజయ్ కుమార్, ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ భీమా తో కుటుంబానికి ధీమా అని అన్నారు.ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సాయిలు, మాజీ ఎంపీపీ మల్లేశం,జడ్పీటీసీ రాఘవరెడ్డి,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, బండారి సాయిలు డి,ఓలు ప్రకాష్,మహేందర్ గౌడ్, ,సంస్థ ఉద్యోగులు భైంధ్ల అశోక్,పూర్ణ చందర్ ,బాలాజీ,మల్లేష్,సురేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## పాండురంగ మందిరంలో ముగిసిన సప్తహ

- కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు - పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు



**రాయికోడ్, ఆగస్టు 12 (జనం సాక్షి) :** మండల పరిధిలోని జంబిగి గ్రామంలో, కొలువుదీరిన శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో గత వారం రోజుల నుండి కొనసాగిన సప్తహ కార్యక్రమం మంగళవారం ముగించారు. ప్రతిరోజు దేవాలయంలో పండరీపూర్ బిందాస్ మహారాజ్ ఆశ్రమ భావి పీఠాధిపతి రాజేందర్ మహారాజ్ వామన్ రావు మహారాజుల ఆధ్వర్యంలో కీర్తనలు,భక్తులకు పలు ప్రవచనాలను బోధించారు. ప్రతిరోజు దేవాలయంలో వివిధ గ్రామాల కళాకారులచే భజన కీర్తనలు నిర్వహించారు.ముగింపు సందర్భంగా గ్రామ పురవీధుల గుండా పల్లకి సేవ ఊరేగించారు. మహిళలు నిండు ముంతలతో ర్యాలీ లో పాల్గొన్నారు గ్రామ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. తబలా తాళం వాయిద్యాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. ప్రతి ఏడాది పాండురంగ స్వామి సప్తహ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా గ్రామ సాంప్రదాయ రీతిలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ జి.అంజయ్య, రైకోడ్ మునిపల్లి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంబికి వినయ్, మాజీ అధ్యక్షులు కేదార్నాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ నల్లోల ఆగమయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమన్న,పలువురు ప్రముఖులతో పాటు గ్రామ పుర ప్రముఖులు, వివిధ గ్రామాల భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జెండా ఎగురవేయాలి

**రాజోలి, ఆగస్టు 12 (జనంసాక్షి) :** ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు శశికుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బిజెపి నాయకులతో మండల కేంద్రంలోని ఉన్న డ్రైనేజీలు నిర్మించాలని కోరుతూ ఎంపీడీఓ భాస్కర్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, ఈసీ ఆంజనేయులు, మల్లేష్, గోవిందరాజులు, రాజేష్, కొంకతి రాము, అంజి, వీరేష్, చిన్నప్ప, గట్టు రాము, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# మాది పేదల ప్రభుత్వం

- విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- రూ 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
- బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వాలె : మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 (జనం సాక్షి):** మాది పేదల ప్రభుత్వమని.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్‌లో మెదక్ నియోజకవర్గంలోని 223మంది లబ్ధిదారులకు రూ 63లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను



కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. రామాయంపేట పట్టణంలో రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దుర్గ భవాని టెంపుల్, ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చిల అభివృద్ధికి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి,మహేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు గౌడ్, లింగం, శంకర్, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ క్రిష్ణ, కోర్వి రాములు, హంజాద్, అల్లూ, మహిపాల్ యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను తొక్కడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమా ?

- దళితులు రాజకీయంగా ఎదగకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర
- కొమ్ము విజయ్‌పై దాడిని ఖండిస్తున్నాం
- తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దబ్బెట్ల శ్రీనివాస్




**సిద్దిపేట బ్యూరో ఆగస్ట్ 12 (జనంసాక్షి):** దళితుల ఎదుగుదలను ఓర్వలేకనే తుంకుంటా నర్సారెడ్డి ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట్లశ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 3న గజ్వేల్ లో రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్‌పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ఆయన అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని మండి పడ్డారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ దళితులపై దాడి చేస్తే చూస్తూ కూర్చోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులను రాజకీయంగా తొక్కడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ దాడిపై దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని, వెంటనే తూముకుంట నర్సారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. లేని యెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రొమాల బాబు, పేద మాతరి బాబు, బాకురి అశోక్, దప్పు చంద్రం, ఆనంద్, రజినీకాంత్, ఉపేందర్, వెంకటరమణ, భూపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో పల్లె బాట
- సిపిఎం మండల కార్యదర్శి కే. రాజయ్య



**కొండాపూర్ ఆగస్టు 12 (జనం సాక్షి)** వృద్ధాప్య, వితంతు నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కే. రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో బస్తి పర్యటనలో భాగంగా మండల కార్యదర్శి కే రాజయ్య మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా ఉపాధి కూలీ డబ్బులు వస్తా లేవని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన 15 రోజులలో డబ్బులు ఇవ్వాలని జీవో ఉన్న కూలి డబ్బులు రావట్లేదని వెంటనే కూలి డబ్బులు ఇవ్వాలని అలాగే పెన్షన్ వితంతు, వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ చాలామంది అర్హులుగా ఉండి గ్రామాలలో పెన్షన్ నోచుకోని పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే కొత్త పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వితంతు పెన్షన్ రూ. 2000, రూపాయల నుండి రూ. 4000, రూపాయల వరకు పెంచి ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. అలాగే మహిళలకు రూ.2500, ఇస్తామని ఇవ్వట్లేదు చాలామందికి ఉచిత కరెంటు లబ్ధిదారులకు రావట్లేదు వెంటనే గ్రామాలలో సర్వే చేసి అర్హులు అయితే ఎవరున్నారో వారందరికీ అందే విధంగా గ్రామ పరిపాలన అధికారులు గ్యాస్ కరెంటు కొత్త పెన్షన్లు వంటి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ పార్టీ సభ్యులు అమృతమ్మ, మానయ్య ,అనసూయ, రాములమ్మ, యాదమ్మ, మొగులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 14 న విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక

**నారాయణపేట అగస్టు 12 (జనం సాక్షి):** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14 న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్.ఈ.) టి. వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడే అంతరాయాల తోపాటు, సరఫరా లో ఏర్పడే హెచ్చు తగ్గులను ఈ వినియోగదారుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు. ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్. ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణ పేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రక్షా బంధన్ వేడుక ఆధ్యాత్మిక కవచంలాంటిది

**రాఖీ బంధం ఆత్మ, పరమాత్మ మధ్య ముడిపడి ఉంది**

**జర్నలిస్టులతో రక్షా బంధన్‌ను జరుపుకోవాలని సంతోశం**

**బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ బి.కే. సుమంగళ**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి)**
రక్షా బంధన్ వేడుక ఒక ఆధ్యాత్మిక కవచంలాంటిదని బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ బి.కే. సుమంగళ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి రాజంపేట రోడ్డులో గల బ్రహ్మకుమారీస్ కేంద్రంలో సంగారెడ్డి జర్నలిస్టులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుమంగళి మాట్లాడుతూ..రక్షా బంధన్ వేడుక ఆధ్యాత్మిక కవచంలాంటిదన్నారు.
రాఖీ కట్టడం అనేది కేవలం చర్యలలో పవిత్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ మాత్రమే కాదు, ఆలోచనలు, భావాలలో కూడా పవిత్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ అవుతుందని అన్నారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలలో పవిత్రమైన రాఖీ కేవలం వ్యక్తుల మధ్య మాత్రమే కాకుండా, ఆత్మ, పరమాత్మ మధ్య కూడా ముడిపడి ఉంటుందన్నారు. ఈ బంధం లింగ మరియు రక్త సంబంధాలకు అతీతంగా ఉంటుందని ఇది ఒక శక్తివంతమైన దృఢీకరణ అని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టులతో కలిసి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని ఆమె తెలిపారు. మీడియాలో పనిచేసే వ్యక్తులు ఈ రోజుల్లో చాలా సమయం బిజీగా ఉంటారని, అయినప్పటికీ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించి మానసికంగా శాంతి అనుభూతి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీదర్ బ్రహ్మకుమారి సెంటర్ ఇన్చార్జి బి.కే. సునంద, బి.కే. అన్నపూర్ణ, బి.కే. జగదీశ్వర్, బి.కే. రాజవర్దన్, బి కే సంతోష్, బి.కే. రాధిక విశ్రాంత మండల విద్యాధికారి, అడ్వకేట్ డి.అంజయ్య, విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**

**- రోగుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట, ఆగస్టు12 (జనం సాక్షి)**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండర్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ అందరి డిప్యూటెషన్లో రద్దు చేశామని తెలిపారు. ఓపి రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని స్టాఫ్ నర్స్ రాస్తూ మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.

## గురుకులం బాలురకు తప్పిన పెను ప్రమాదం

**- బస్సు ముందు చక్రం ఊడి పడిన టైరు**

**- తీవ్ర భయాందోళనకు గురైన 11గురు చిన్నారులు**



**న్యాల్ కల్, ఆగస్టు 12, (జనం సాక్షి):** పలువురు బాలురకు పెను ప్రమాదం తప్పిన ఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కాలం చెల్లిన బస్సు, జిల్లా, మండల విద్యాధికారుల నిర్లక్ష్యం, కొరవడిన మోటర్ వెహికల్ అధికారుల పర్యవేక్షణ, తదితర శాఖల అధికారుల అలసత్వంతో కాలం చెల్లిన ప్రవేట్ విద్యాసంస్థల బస్సులు ఏదేచ్ఛగా కొనసాగు తున్నాయి. ఘటనాస్థలిలో పోషకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామ శివారులోని శ్రీ స్వామి నారాయణ గురుకుల విద్యాలయం పాఠశాలకు చెందిన 11గురు బాలురు మంగళవారం సాయంత్రం పాఠశాల నుండి న్యాల్ కల్ మీదుగా.. హుమ్నాపూర్ - చాల్కి గ్రామ శివారులో పాఠశాలకు చెందిన బస్సు ముందు చక్రం ఊడి పడి సమీపంలోని రోడ్డు పక్కన పడింది. వాహన చోదకుడు శివరాజ్ అప్రమత్తమవ్వడంతో బస్సులో ఉన్న 11గురు బాలురు, పలువురికి తృటిలో ప్రమాదం తప్పింది. దాదాపు 14 సంవత్సరాల బస్సు ముందు చక్రం బేరింగ్ పగలడంతో టైరు ఊడి రోడ్డు పక్కన పడింది. చాల్కి గ్రామ ప్రధాన కూడలి సమీపం వద్ద జరిగిన ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ప్రజలు ఘటనా స్థలానికి వెళ్లి బాలురులను రక్షించారు. ఆగ్రహానికి గురైన పోషకులు, స్థానికులు విద్యాలయ నిర్వహణపై ఆగ్రహానికి గురై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు.



## ఉత్తమ సేవలందించిన రైటర్ సాయిబాబాను సన్మానించిన తూప్రాన్ డీఎస్పీ

**తూప్రాన్ ఆగస్టు 12( జనం సాక్షి):**
తూప్రాన్ డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబ ను ఓపెన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ రివార్డుతో సన్మానించారు ఈ కార్యక్రమంలో శ్రీరంగ కృష్ణ ఎస్సై శివానందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలు జారిపడి వ్యక్తి మృతి



**రేవల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి)**
ఏదుల మండల కేంద్రానికి చెందిన ద్యావరి వెంకటయ్య తండ్రి లేట్ కర్రెన్న, వయస్సు: 64 సంవత్సరాలు, కులం: గొల్ల, వృత్తి: వ్యవసాయ కూలీ, తేదీ 11.08.2025 ఉదయం తన గ్రామస్థుడు కొమ్ము వెంకటయ్యతో కలిసి గోపాల్ పేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిశ్చితార్థానికి హాజరు కావడానికి బైక్ పై గోపాల్ పేటకు వెళ్లి మధ్యాహ్నం 03:30 గంటల సమయంలో నిశ్చితార్థంలో భోజనం అనంతరం చేయి కడుక్కోవడానికి వెళ్ళి కాలు జారి నేలపై పడి మరణించాడు. మృతుని భార్య అలివేల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట మండల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## శేరి బాలనారాయణకు ఉత్తమ సేవకు పురస్కారం




**చేర్యాల ఆగస్టు 12 (జనంసాక్షి) :** గత కొంతకాలంగా చేర్యాల పరిసర ప్రాంత పేద ప్రజలకు సేవలు అందిస్తున్న చేర్యాల పట్టణానికి చెందిన ఈశ్వర్ కిరాణం యజమాని శేరి బాల నారాయణ గుప్తను మనం ఫౌండేషన్ సంస్థ వారు గుర్తించి వారి ఆధ్వర్యంలో ఈనెల 14న హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్లో 2025 ఆగస్టు 14వ తేదీన అవార్డుల ప్రధానోత్సవంలో జరిగే బెస్ట్ సేవా గోల్డెన్ నంది నేషనల్ డాక్టరేట్ అవార్డుకు ఎంపికై ఉత్తమ అవార్డును స్వీకరించబోతున్న శేరి బాల నారాయణ గుప్తకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ ఇలానే మరింత సేవలు చేస్తూ ఉత్తమ పురస్కారాలు పొందాలని ప్రాంత ప్రజల ఆశీర్వాదాలు, దీవెనలు పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

## వశిష్ట డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం



**సంగారెడ్డి, ఆగస్టు 12(జనం సాక్షి):**
జిల్లా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా వశిష్ట డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ యువత తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని మంచి నడవడికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అలాగే, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర వహించాలని, అందరూ దీనికి ప్రతిజ్ఞ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధ రెడ్డి, సీడీపీఓ అంజమ్మ, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్ సురక్ష బీమా -కుటుంబానికి ధీమా

**- యుకో బ్యాంకు ఆధ్వర్యంలో గ్రామస్థాయి రీ కెవైసీ అవగాహన శిబిరం**

**- పాల్గొన్న జనరల్ మేనేజర్ అమిత్ శ్రీవాత్సవ**



**ఉర్కొండ ఆగస్టు 12, ( జనం సాక్షి )**
మండలంలోని యుకో బ్యాంక్ మధారం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాచాలపల్లి గ్రామంలో జనసురక్షా సామాజిక భద్రతా పథకాలు రీ-కెవైసీ శిబిరం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి యుకో బ్యాంక్ జనరల్ మేనేజర్ అమిత్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్ ఎన్. శ్రీకాంత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శక్తి సింగ్, మధారం బ్రాంచ్ మేనేజర్ ఆర్. హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీవో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇందిరా పాల్గొన్నారు. ఈ శిబిరంలో సామాజిక భద్రతా పథకాలు, ప్రధానమంత్రి జనసురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను బ్యాంకు అధికారులు వివరించారు. ఈ పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత లభిస్తుందని గుర్తించారు. అలాగే రీ-కెవైసీ ప్రక్రియలో అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా బ్యాంక్ సేవలను నిరంతరంగా పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనరల్ మేనేజర్ అమిత్ వాస్తవ యుకో బ్యాంక్ ఏటీఎంను ప్రారంభించడం జరిగింది. ఏటీఎం సేవలు అందరూ వినియోగించుకోవాలని జోనల్ మేనేజర్ చెప్పారు. జోనల్ ఆఫీస సిబ్బంది మనోజ్ కుమార్, ప్రవీణ్ నాయక్ , కృష్ణ చైతన్య బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నిజాంపేట్ ఆగస్టు 12 (జనం సాక్షి)**
నిజాంపేట్ మండలంలోని దర్గా తాండకు చెందిన దారావత్ శాంకిబాయి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేశారు.రూ.15000 రూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగారం, మోహన్ పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి డియన్ఆర్ ఆర్థిక సహాయం

**ఊర్కొండ ఆగస్టు 12, ( జనం సాక్షి)**
మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన రామేశ్వరమ్మ జంగయ్య దంపతుల కూతురు అక్షయ వివాహానికి మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లిద్యాప నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జగదీష్, రాజు, బాలకృష్ణ, రమేష్, శివ, వెంకటయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, యాదగిరి, శ్రీను, చెన్నయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధారాళంగా చదవడం మరియు చదివింది అర్థం చేసుకోగలగాలి : శ్రీ గణేష్ సింగ్

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**కృష్ణ, ఆగస్టు 12 (జనం సాక్షి) :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డి ను, గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరవ గణేష్ సింగ్ ఆకస్మికంగా పర్యవేక్షించారు..పర్యవేక్షణలో భాగంగా 5వ తరగతి ఇంగ్లీష్ భోదిస్తున్న తరగతిని చూడడం జరిగినది అని అన్నారు .ఇందులో టుగెదర్ వి లైవ్ అనే పాఠమును విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన పదాలను మరియు పాఠ్యపుస్తకాన్ని చదివించడం,33 జిల్లాల పేర్లు అడిగి సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు చేసిన సూచనలు:ప్రతి పిల్లవాడు ధారాళంగా చదివేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పాఠ్యాంశ బోధన తరువాత రెండవ 45 నిమిషాలు పిల్లలచే వర్క్ బుక్ చేయించాలి.వర్క్ బుక్ లను ప్రతిరోజు చూసి ఏమైనా తప్పులు ఉంటే సరిచేసి సంతకాలు చేయాలి.ఫార్మేటివ్ అస్సెస్మెంట్ పరీక్ష పత్రాలను చూసి మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. గ్రంథాలయం కోసం ఏర్పాటు చేసిన మూలను చూసి అభినందించి,విద్యార్థులచే కథల పుస్తకాలను చదివించారు. టీచింగ్ డైరీలను పరిశీలించారు .తరగతి గది బోధన సమయంలో టిఎల్ ఎమ్ ను ఉపయోగించాలి. వారానికి కనీసం రెండు పీరియడ్లు తప్పకుండా గ్రంథాలయానికి కేటాయించాలి.అదేవిధంగా వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి వారికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్,కుమారి ఆకాంక్ష పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి ఉంటే .. పునర్నిర్మాలించాలి

**పాపన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
హిందువుల వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్క హైందవుడు తిప్పి కొట్టాలని జిల్లా బజరంగ్ దళ్ విద్యార్థి ప్రముఖ్ బోల కృష్ణ,విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు బద్దపురం సంగమేశ్వర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని పెద్దమ్మ గుడి కూల్చివేసిన సందర్భంగా హిందూ సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఆలయం వద్ద కుంకుమార్చన కార్యక్రమ నిర్వాహణకు తరలి వెళ్లే క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదన్నారు. ఈ అరెస్టు లతో హిందువుల ఐక్యతను,మనోభావాలను దెబ్బతీయడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్దమ్మ గుడిని పునర్నిర్మాలించి హిందువుల మనోభావాలను కాపాడాలన్నారు. ఈసందర్భంగా నాయకులు మల్లేశం,వెంకట్,సాగర్ ఉన్నారు.



# సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 ( జనం సాక్షి ):**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు 3 రోజులలో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఎం రెడ్ కో రవీందర్ చౌహాన్ లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,



పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు పై సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, అన్ని యాజమాన్యాల గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత నమూనాలో పూరించి 3 రోజులలోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కార్యాలయాలలో ఖాళీ స్థలాల వివరాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి



- ఏ ఎస్పి ఆంజనేయులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పని సరి ఉండాలనీ నారాయణ పేట ఏ ఎస్పి.ఆంజనేయులు అన్నారు.మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని, రహదారి భద్రతా నియమాలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధిస్తూ వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏ ఎస్పి ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని, లేనియెడల వెంటనే వేయించుకోవాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ పై స్పష్టంగా వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని, ఫ్యాన్సీ అక్షరాలు, చిన్న సైజు అక్షరాలు, స్టిక్కర్లు, డిజైన్లు వాడరాదు అని నెంబర్ స్పష్టంగా కనిపించేలా ఉండాలని తెలిపారు.
నెంబర్ ప్లేట్ లేకుండా లేదా తప్పుగా మార్చిన వాహనాలను గుర్తించిన పక్షంలో మోటార్ వాహన చట్ట ప్రకారం జరిమానాలు విధించబడతాయని తెలిపారు. అలాగే అనుమానాస్పద వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నెంబర్ ప్లేట్ లేకుంటే దొంగతనాలు చేయడానికి అవకాశం ఉంటుందని కావున తప్పకుండా వాహనదారులు నెంబర్ ప్లేట్ వేసుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ సరిగ్గా పెట్టండి చట్టాన్ని గౌరవించండి, నెంబర్ ప్లేట్ మీ వాహనానికి గుర్తింపు పత్రం అని గుర్తించుకోవాలని తెలిపారు.
ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో నారాయణపేట పోలీసులు నరసింహ, సుధాకర్, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం

సైబర్ నేరాలపై
జిల్లా ప్రజలలో అవగాహన కలిపించాలి
సైబర్ వారియర్స్ టీ-షర్ట్స్ అందజేత
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు12 ( జనం సాక్షి)**
సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకమని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో నిర్వహించిన, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సైబర్ వారియర్స్ కు టీ-షర్ట్ లను అందజేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి వచ్చిన సైబర్ వారియర్స్ తో మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ వారియర్స్ కు వచ్చిన ఫోన్ కాల్స్ కు త్వరితగతిన స్పందించి, బాధితులకు కచ్చితత్వంతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. సైబర్ వర్టికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వారుసలో ఉంచడానికి కృషి చేయాలని సైబర్ వారియర్స్ కు సుచించారు. పోలీసు స్టేషన్ల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లను అందించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ సమీక్షలో డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డి4సి ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి

- డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే సిద్దప్ప

**మానవపాడు, ఆగస్టు 12 (జనం సాక్షి )**
మానవపాడు పిహెచ్సీ సిబ్బందికి, మరియు ఏఎన్ఎంలకు సమీక్ష సమావేశం అన్ని ఆరోగ్య కార్యక్రమాల యందు ముందుండాలని సూచన చేసినా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్దప్ప.. జోగులాంబ గద్వాల జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మానవపాడు లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప సందర్శించి సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. పీహెచ్ సీ నందు వివిధ విభాగాలను తనిఖీ చేశారు, అనంతరం సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ముందు ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఇంతవరకు డెలివరీలు రెండే ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. నెలలో ఉన్న ఈడిడి కేసులపై ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వారిని పిహెచ్సి నందు డెలివరీ అయ్యేటట్టు చూడాలని. ప్రైవేటుకు వెళ్లకుండా



మోటివేషన్ చేయాలని అయన తెలిపారు.ఇట్టి విషయంపై నిర్లక్ష్యం వహించినచో తగిన కఠిన చర్యలు తీసుకునబడునని తెలిపారు.. పీహెచ్సీ నం దు ఫార్నైట్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని టార్గెట్స్ తెలపాలని సూచించారు.. ఇట్టి కార్యక్రమంలో డిపి హెచ్ఎన్ఓ వరలక్ష్మి, మరియు డివిఎల్ఎం నరేంద్ర బాబు, అక్కమ్మ, హెలెన్, చంద్రన్న,అబేదుల్ల, ఫార్మసిస్టు తిరుమల్ రావు,సోని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆస్తి, ప్రాణ, పశు సంపద నష్టం జరగొద్దు





రాబోవు 72 గంటల్లో అధిక వర్షాలు పడే అవకాశం ఉంది అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ ఉద్యోగుల కు సెలవులు రద్దు

ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

కంట్రోల్ రూమ్ నెంబర్ 9391942254 సమాచారం

ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 (జనం సాక్షి): జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9391942254 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. అధిక వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 72 గంటల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ తగు ఆదేశాలు జారీ చేసిన మేరకు అధిక వర్షాలు వల్ల జిల్లాలో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం పశు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోవు రెండు రోజులు 13,14,15 మూడు రోజులు అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో11 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని లో లెవెల్ కాజ్ వేలు బ్రిడ్జిలు వరద ప్రవాహ తాకిడి తో ఉన్నట్లయితే రవాణా పునరుద్ధరించడంలో భాగంగా సంబంధిత శాఖ అధికారులు డైవర్షన్ కల్పించాలన్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకో వాలన్నారు. దూప్ సింగ్ తండా పంచాయతీ సెక్రెటరీ అదే ప్రాంతంలో అందుబాటులో డిపిఓను ఆదేశించారు. పంచాయతీ, రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వ యం చాలా అవసరం అన్నారు ముఖ్యంగా జిల్లాలో పురాతన ఇండ్లలో నివసించే వారిని గుర్తించి ఆ ప్రాంతాల వారిని వేరే ప్రాంతానికి తరలించాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో పురాతన కోళ్ల ఫారాలు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉంది కాబట్టితగు జాగ్రత్తలు తీసుకో వాలి అన్నారు. డ్రింకింగ్ వాటర్ ఎలక్ట్రిసిటీ ఈ అంశాలపై సమస్యలను తక్షణం పునరుద్ధరిం చాలని చెప్పారు. చెరువులోచెరువుల్లో ఈతలకు ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు. విద్యాశాఖ తరపున పురాతన పాఠశాలలో పడిపోయే ప్రమాదం ఉన్నవాటిపై విద్యార్థులను రక్షించే క్రమంలో పటిష్ట చర్యలు తీసుకోవాల న్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులకు అను గుణంగా అవసరమైతే ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించుకునే ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలని వర్షాలు తగ్గిన అనంతరం డెంగ్యూ మలేరియా టెస్టులు అధిక మొత్తంలో చేసి ఆరోగ్య పరిరక్షణపై చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి రాక



ఊర్కొండ ఆగస్టు 12, (జనం సాక్షి) మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ మహబూబ్నగర్ అధ్యక్షులు డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి పలు శుభకార్యాలలో పాల్గొనడానికి వస్తున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి తెలియజేశారు. ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొంటారని, అనంతరం ఊరుకొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం నూతనకు గృహప్రవేశం వారి కుమారుల పుట్టు పంచే మహోత్సవంలో పాల్గొంటారని మండల టిఆర్ఎస్ మాజీ తాజా ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ద్యాపవీరారెడ్డి తెలియజేశారు.

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మహమ్మదాబాద్,గండీడ్ / ఆగస్టు 12 (జనంసాక్షి) : గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నందువలన ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పాతబడిన ఇంటి నిర్మాణంలో వర్షానికి కూలి పడే అవకాశం ఉండొచ్చుకాబట్టి పాత ఇంటిలో ఎవరు ఉండకూడదు మీకు తెలిసిన వారి ఇంటిలో ఉండాలి విద్యుత్ తీగలు విరగబడిన విద్యుత్ స్తంభాలు దగ్గర పోకుండా ఉండాలన్నారు. విద్యుత్ నుండి ఏదైనా సమస్యలు ఉంటే విద్యుత్ శాఖవారికి స్థానిక అధికారులకు తెలియజేయలన్నారు. చెరువులు కుంటలు వాగులు దగారికి చేపలవేటకోసం ఎవరు వెళ్లకూడదు.ఇంట్లో వేడినీళ్లు పెట్టుకోవడానికి కరెంటు హీట ర్లను వాడుతారు అలాంటి పనిముట్ల దగ్గర పోకూడదన్నారు. ఎక్కడైనా ఏదైనా ఏదైనా ప్రమాదం జరిగితే వెంబడే పోలీస్ శాఖ వారికి లేదా ఉన్నత అధికారులకు తెలియజేయాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు.

# క్రీడలకు పుట్టినిల్లుగా వనపర్తి



- శాసనసభ్యులు మేఘా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల

- వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల, క్రికెట్ క్రీడ మైదానం హాకీ క్రీడా టర్ఫ్ మైదానం స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

- క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట







వనపర్తి బ్యూరో ఆగస్టు 12 జనంసాక్షి

విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి జిల్లా రానున్న కాలంలో క్రీడలకు పుట్టినిల్లుగా మారబో తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధి పరంగా నూతనంగా చేపట్టబోయే పలు నిర్మాణాలకు వారు స్థలాల పరిశీలన చేశారు.వనపర్తి మెడికల్ కళాశాల పక్కనగల ఎనిమిదిన్నర ఎకరాలలో క్రీడా మైదానం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిం చారు. వనపర్తి బాలుర జూనియర్ కళాశాల మైదానంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి శిల పరిశీలన చేశారు.వనపర్తి జిల్లా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల డిగ్రీ కళాశాల పక్కనగల మైదానంలో హాకీ టర్ఫ్ మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలనం చేశారు.అనంతరం శ్రీనివాసపురం శివారులో 35 ఎకరాల్లో క్రీడా పాఠశాల ఏర్పాటు కు వారు స్థల పరిశీలన చేశారు.వీటి నిర్మాణా లకు త్వరలోనే పరిపాలన అనుమతులు జారీ అవుతాయని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను వెంటనే సమర్పించాలని వారు అధికారులకు సూచించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు విద్యా రంగంలో పేరు గంచిన వనపర్తి జిల్లా కేంద్రాన్ని రానున్న కాలంలో క్రీడారంగంలోనూ అంతర్జాతీయ స్థా యిలో గుర్తింపు తీసుకువచ్చేలా అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే విధంగా తర్ఫీదు నుంచి క్రీడాకారులను తయారు చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, క్రీడా శాఖ అధికారులు, ఆర్డిఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించకుండా తనిఖీలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు12 ( జనం సాక్షి):** రసాయన, ఔషధ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించకుండా తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజావాణి హాల్ నందు ఫ్యాక్టరీలు, రసాయన పరిశ్రమల్లో భద్రతపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీతో సమావేశం నిర్వహించారు. గత జూన్ 30 న సంగారెడ్డి జిల్లా, పాశమైలారం లో సంభవించిన అతిపెద్ద విస్ఫోటనాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, ప్రత్యేకించి రసాయన పరిశ్రమలు, ఔషధ యూనిట్లలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగంగా జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసి, ఆ కమిటీల ద్వారా ఆయా పరిశ్రమలలో భద్రతను తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పరిశ్రమలు, కార్మిక ,కాలుష్య నియంత్రణ మండలి, తదితర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు భద్రతపై దృష్టి సారిస్తూ కర్మాగారాలలో పనిచేసే కార్మికుల ఫోన్ నంబర్స్ పూర్తి సమాచారం యాజమాన్యం దగ్గర ఉండాలని, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చూడాలని, మత్తు పదార్థాలు వాడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిన పక్షంలో యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య ,డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్ బాబు,డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్ శ్రీనివాసరావు, కర్మ గారాల జిల్లా ఉప ప్రధాన అధికారి శ్రీమతి లక్ష్మీ కుమారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు జిల్లా అగ్నియాపక శాఖ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి, కార్మిక శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## విధులకు గైర్హజరైన 7 మంది వైద్యులకు షోకాజ్ నోటీసులు

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి) :** సదాశివపేట సామాజిక ఆసుపత్రిలో విధులకు గైరాజరైన 7 మంది వైద్యులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసిహెచ్ఎస్ సంగారెడ్డి షోకాస్ నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఆసుపత్రికి చెందిన ఏడుగురు వైద్యులు డాక్టర్ విజయ శంకర్ డిప్యూటీ సివిల్ సర్జన్, డాక్టర్ పివిఎస్ఎన్ఎన్ సత్యనారాయణ (డిఎఎస్), డాక్టర్ దివాకర్ (సిఎఎస్), డాక్టర్ ఎస్ యాదగిరి (సిఎస్ఎస్), డాక్టర్ జి మల్లికార్జున్ (సిఎస్ఎస్), డాక్టర్ కె. ఉమా మహేశ్వరి (సిఎస్ఎస్), డాక్టర్ రత్న సాయి (సిఎఎస్)లకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా, డిసిహెచ్ఎస్ సంగారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి : సిపిఐ

**మల్దకల్ ఆగస్టు 12(జనంసాక్షి)** మల్దకల్ మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలో ఈనెల 14వ తేదీ గురువారం రోజున జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మల్దకల్ మండల కార్యదర్శి గుంటన్న రంగన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాలు గడుస్తున్న చరిత్ర సిపిఐ ఎర్రజెండాది, కాబట్టి ఈ చరిత్రను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎర్రజెండాను హక్కున చేర్చుకుని ఇంకా ముందు ముందు భావితరాల కోసం భవిష్యత్తు తరాల కోసం ఇంకా ఎంతో శాస్త్రీయబద్ధమైన ఆలోచనలు కలిగిన సేవలు చేయాలని కోరుకుంటూ అలాగే పెద్ద ఎత్తున ప్రజలు కూడా మన సిపిఐ పార్టీని పెద్ద ఎత్తున ఎర్రజెండాను భుజాన ఎత్తుకుని ఆదరించాలని రంగన్న మండల ప్రజలను కోరారు. మల్దకల్ మండల కార్యదర్శి రంగన్న, బంగి రామన్న,పోతినేని సవారి, జూలకంటి వెంకటేష్,హమాలీ కార్మికులు తిమ్మప్ప, బజారన్న,జమ్మన్న,రత్నం. రాజు,బెక్కు భీమన్న, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

**జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 27655 ను సంప్రదించాలి**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి)** వాతావరణ శాఖ ప్రకటించిన మేరకు రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. రానున్న 72 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా ఎస్పి పారితోష్ పంకజ్, అదనపు కల్లెక్టర్లు చంద్రశేఖర్, మాధురి సంబంధిత కలిసి పాల్గొన్నారు. అనం తరం జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష నిర్వహించారు. గత 24 గంట ల్లో జిల్లాలో 37.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1375 చెరువులు ఉండగా వీటిలో 75 చెరువులు నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు.

**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

చేసినట్లు అత్యవసర సమయంలో 08455-27655 నంబర్ ద్వారా భారీ వర్షాలు వరదలకు సంబంధించిన తమ సమస్యలను కంట్రోల్ కు తెలియజేస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలిపి సమస్య పరిష్కారమయ్యేలా చూడనట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డివిజన్‌లోని రాయికోడు, ఝరాసంగం మండలాలలో గల్లంతైన యువకుల గాలింపు చర్యలు వేగవంతం చేశారు. మండలం యూసుఫ్ పేట గ్రామంలో పిట్టవాగు వద్ద గ్రామస్తులు హెచ్చరించినప్పటికీ లెక్కచేయకుండా వాగు దాటడానికి ప్రయత్నించిన మ్యాతరి శ్రీనివాస్ నీటి ప్రవాహంలో కొట్టుకపోగా అతని మృతదేహం ధర్మపురి గ్రామ పరిధిలో సుద్దవాగు వద్ద లభించింది. ఝరా సంఘం మండలం, పొట్లపల్లి వద్ద నారింజ వాగు వద్ద నైవేద్యం సమర్పించడానికి వెళ్లి గల్లంతయిన గ్రామానికి చెందిన బోడ్ల భాస్కర్ ఆచూకీ కోసం గత రెండు రోజులుగా గాలిస్తున్నప్పటికీ అతని ఆచూకీ ఇంకా లభించలేదని అతని ఆచూకీ కోసం సహాయంతో గజ ఈతగాళ్ళు, ఎన్ఎన్డిఆర్ఎఫ్, బృందం సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలు ను జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి జహీరాబాద్ డి.ఎస్.పి లో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కితాబ్**

**అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం**

**నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం**

**పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి**

**నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 (జనం సాక్షి):** ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం. అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పశు వైద్యశాలను ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతపురం ఎంపీడీవో కార్యాలన్నీ పరిశీలించి నిజాంపేట మండల అభివృద్ధిపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాల వసతులు, అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులని కొనియాడారు గణితంలో నిష్ణాతులుగా ఉన్నారని చెప్పారు. సామర్థ్యాలు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం, ఎత్తు బరువు వివరాలు తెలుసుకుంటూ అంగన్వాడి పిల్లలు నాణ్యమైన పౌష్టిగా హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నిజాంపేట మండలం ఆదర్శంగా నిలుస్తుందని జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకుంటే ప్రభుత్వం వెంటనే బిల్లులు జమ చేయడం జరుగుతుంది తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు ప్లేసు లేక ఎవరైతే సెలెక్ట్ కాకపోవడం వల్ల ఎల్ టు లిస్టు ద్వారా ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపడతామన్నారు. సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యశాల అందాలని వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సమయపాలనగా విధులకు హాజరుకావాలని సూచించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ మీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రాజిరెడ్డి, వైద్యాధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాధవాత్ సంతోష్, ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి**








**అచ్చంపేట ఆగస్టు 12 (జనం సాక్షి )** పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్లలో ఆదివాసీల అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందజేయడమే నా లక్ష్యం అని, అతి త్వరలోనే మన్ననూర్ ఐటీడీఏకు పిఓను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఆదివాసి చెంచులకు పోడు పట్టాలు అందజేస్తామని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి , సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యం ఇస్తామని, ఆదివాసి చెంచు యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అన్నారు. అచ్చంపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి పట్టణంలోని అంగిరేకుల శేఖరయ్య గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు ఆదివాసి చెంచులు ర్యాలీగా తరలివచ్చి డప్పులతో నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆదివాసి చెంచులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవడానికి కృతనిచ్చేయంతో ఉంది దాన్లో భాగంగా చెంచులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ఇందిర జలసౌర విద్యుత్ కార్యక్రమాన్ని మన అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి డబ్ల్యూఐటిడి అధికారులు ఫారెస్ట్ అధికారులు, ఆదివాసి చెంచు ఉద్యోగస్తులు సంఘాల నాయకులు, దాసరి నాగయ్య, దాసరి శ్రీనివాసులు, శంకరయ్య, దాసరి ప్రసాద్, కాట్రావత్ పద్మ , మాజీ ప్రజాప్రతినిధులు ఆదివాసి చెంచులు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్త జనంతో.."జిగేలుమన్న రేజింతల్".. !

**అంగారక చతుర్థి శుభవేళ చందన వదుణ్ణి దర్శించుకున్న భక్తజనం**

**స్వయంభూను దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు**

**వేలాది భక్త జనంతో కిట కిటలాడిన సిద్ధి వినాయక క్షేత్రం**







**న్యాల్ కల్, ఆగస్టు 12 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం మంగళవారం వేలాది భక్త జనంతో జిగేల్ మంది. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు చందన వదనుణ్ణి దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనంతో కిట కిటలాడింది. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ కాణిపాక క్షేత్రంగా విరాజిల్లుతూ.. భక్తుల కోరిన కోరికలను తీరుస్తూ.. సంకటలను హరించే దేవ దేవుడు, మహి మాన్వితుడైన స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకుడికి ఎంతో ఇష్టమైన, పవిత్రమైన రోజు అంగారక చతుర్థి. ప్రతి నెల పౌర్ణమి అనంతరం నాల్గవ రోజున సంకటహర చతుర్థిగా, మంగళవారం మాత్రమే వచ్చే చతుర్థిని.."కృష్ణ అంగారక సంకట్ చతుర్థి". గా.. భక్తులు దర్శించుకుంటారు. 14 సంవత్సరాల అనంతరం, ఈ ఏడాది ఒకే మారు రావడం, ప్రధానంగా పవిత్ర శ్రావణమాసంలో.."అంగారక సంకట్ చతుర్థి" రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పార్వతీదేవి తనయుణ్ణి దర్శించుకు న్నారు. వేద పండితులు, ఆలయ అర్చక బృందం గణనాథుని నయనానందకరంగా ముస్తాబు చేశారు. తెల్లవారు జామున్నే వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. వేలాది భక్తులు పాదయాత్రగా.. సిద్ధి వినాయకుడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు పాదయాత్రగా తరలివచ్చారు. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, కర్ణాటకలోని బీదర్, హుమ్నాబాద్, తదితర ప్రాంతాల నుండి భక్తులు పాదయాత్రగా తరలివచ్చి దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ క్షేత్రం భక్తజనంతో కోలాహలంగా మారింది. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి, తదితరులు తరలివచ్చి దర్శించు కున్నారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు, భక్తమండలి ఘన స్వాగతం పలికి సత్కరించారు. భక్తుల దర్శనం కోసం ప్రత్యేక, శీఘ్ర, ఉచిత దర్శనాలను ఏర్పాటు చేశారు. జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, స్థానిక సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో ఏడుగురు ఎస్సైలు, 150కి పైగా పోలీస్ సిబ్బందితో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పలువురు స్వచ్ఛంద సంస్థలు, భక్తులు, యువకులు పాదయాత్రగా తరలివస్తున్న భక్తజనానికి అల్పాహారం, త్రాగునీరు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు, భక్తమండలి పర్యవేక్షణలో భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు.




# ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

**బెజ్జంకి,ఆగస్టు12,(జనం సాక్షి):** మండల కేంద్రంలో మంగళవారం సిద్దిపేట జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సంగెం మధు ఆధ్వర్యంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయక కార్యదర్శి బోనగిరి రూపేష్ పాల్గొని ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు మాట్లాడుతూ 90ఏళ్ల విద్యార్థి ఉద్యమ గాథ స్వాతంత్రం నుంచి సమానత్వం వరకు లక్నో,ఆగస్టు12,1936 దేశ చరిత్రలో ఓ మహత్తర మలుపు తిరిగిన రోజు,బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆవరణలో,వలస పాలకుల దమనకాండకు ఎదురు నిలిచిన విద్యార్థుల గళం అదే రోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్)పుట్టుక జరిగింది అని అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాని దేశాన్ని మార్చగల శక్తివంతమైన వర్గం అనే నమ్మకంతో ఈ సంఘం ఆరంభమైంది అని అన్నారు. స్వాతంత్ర సమర జ్వాలల్లో పుట్టిన విద్యార్థి ఉద్యమం1930ల దశకంలో దేశవ్యాప్తంగా స్వాతంత్ర సమర జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న కాలం ఆది అని,అయితే విద్యార్థులు పాఠశాల గోడలలోనే బంధించబడి ఉండాలని బ్రిటిష్ పాలకులు ప్రయత్నించారు.ఏఐఎస్ఎఫ్ ఆ బంధాలను ధ్వంసం చేస్తూ, స్వాతంత్రం, సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలుగా పెట్టుకుంది,విద్యతో పాటు సమాజం కోసం పోరాటం బ్రిటిష్ పాలన వ్యతిరేక ఉద్యమాల్లో చురుకైన పాత్ర విద్యా హక్కుల కోసం ఆందోళనలు రైతు,కూలీల పోరాటాలకు మద్దతు మహిళా విద్యార్థుల సమాన హక్కుల కోసం ర్యాలీలు స్వాతంత్రానంతరం కూడా ఆగని పయనం1947లో దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా ఏఐఎస్ఎఫ్ తన కర్తవ్యాన్ని విద్యార్థుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతుంది అని అన్నారు.అనంతరం బోనగిరి రూపేష్ మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలు, నిరుద్యోగ సమస్యలపై నిరంతర ఆందోళనలు వెనుకబడిన వర్గాల విద్యా ప్రోత్సాహం విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి కోసం నిరంతర కదలికలు తెలంగాణలో ఏఐఎస్ఎఫ్ ప్రస్తుత పోరాటాలు స్వాతంత్ర పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఈరోజు ఏఐఎస్ఎఫ్ తెలంగాణలో విద్యార్థుల హక్కుల కోసం గళమెత్తుతోంది అని అన్నారు.విశ్వవిద్యాలయాల్లో,ప్రభుత్వ డిగ్రీ,ఇంటర్ కాలేజీల ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టిచింగ్ పోస్టుల భర్తీపై నిరంతర పోరాటం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెంపుపై వ్యతిరేక ఉద్యమాలు నిరుద్యోగం నిర్మూలన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి క్యాంపస్‌లలో మౌలిక వసతుల అభివృద్ధిపై ఆందోళనలు గ్రామీణ విద్యార్థులకు వసతి,స్కాలర్‌షిప్‌ల పెంపు కోసం కదలికలు,90 సంవత్సరాల నిరంతర ఉద్యమం ఈరోజు ఏఐఎస్ఎఫ్ జెండా దేశవ్యాప్తంగా పల్లె నుంచి పట్టణం వరకు ఎగురుతోంది అని అన్నారు.ప్రతి యుగంలో విద్యార్థుల సమస్యలకు కొత్త భాష,కొత్త పోరాట పంథాను ఇచ్చింది,ఆగస్టు 12,2025 కొత్త సంకల్పం ఏఐఎస్ఎఫ్ తన 90వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ, విద్య,ఉపాధి,సమాత్వం కోసం పోరాటం దేశ భవిష్యత్తు కోసం సంకల్పం అనే నినాదంతో ముందుకు సాగుతోంది,విద్యార్థి పోరాటం అనేది కేవలం పాఠశాలల భవనాల మధ్యే కాదు అది దేశ భవిష్యత్తు నిర్మాణానికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్,సాయి, అరుణ్,రాము,రాజు, మాణిదీప్,శంకర్, రమ్య, ప్రవలిక, నాగలక్ష్మి,వ ుమత,అక్షయ,లక్ష్మిప్రియా,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి డి.మహేష్, చరణ్,శ్రవణ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై




**ఉర్కొండ, ఆగస్టు 12 (జనం సాక్షి)** మండలంలోని రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ ఎస్సై కృష్ణ దేవ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకుఅన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని ఎస్సై కృష్ణ దేవా మండల ప్రజలను కోరారు.



## ఎక్కడ లేని విధంగా క్రీడా ప్రంగాణంను నిర్మించుకుందాం

**- మంత్రి వాకిటి శ్రీహరి**

**నర్వ ఆగస్టు 12(జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా ఈ క్రీడా ప్రంగాణంను నిర్మించుకుందాం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో జాంద్రా గుట్ట దగ్గర క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి,క్రీడలు యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,స్పోర్ట్స్ ఎండీ సోని బాల దేవి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్వ మండలంలో అభినాత ణమైన గ్రౌండ్ ప్రక్రియ చేద్దాము అనుకున్నాం, కానీ కొన్ని ఇబ్బందుల వల్ల ఆగిందని, ఈ మండలం స్పోర్ట్స్ మినిస్టర్‌గా మండల కేంద్రంలో చేద్దాం అని తపనాతోటి తీర్చిదిద్దుదాం అన్నారు.అతి తొందరలో మక్తల్ నియోజకవర్గలో ఎక్కడ లేని విధంగా నిర్మించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి, ఎండీ సోని బాల దేవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్పోర్ట్స్ విభాగం అధికారులు నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి బుచ్చరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, అంజిరెడ్డి, అశోక్ గౌడ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.


## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**- రాష్ట్ర 4వ మహాసభ వాల్‌పోస్టర్ విడుదల - సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజోద్దీన్**



**సంగారెడ్డి, ఆగస్టు 12 (జనం సాక్షి)**
సిపిఐ 4 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా సదాశివపేటలోని సిపిఐ కార్యాలయంలో తాజోద్దీన్ మాట్లా డుతూ ఈనెల 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారావు మహారాజ గార్డెన్స్‌లో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ లను సిపిఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట, కొండాపూర్, మునిపల్లి మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల లక్ష్మి, శివలీల బుజ్జమ్మ, పాల్గొన్నారు.

## త్రిశూలం బహుకరణ



**పాపన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. మంగళవారం సాయంత్రం ఆలయ సమీపన వెనుక గుట్టపై భారీ త్రిశూలాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ కాంతులతో శోభాయ మానంగా వెలుగునిస్తుంది. సుమారు 20 ఫీట్ల ఎత్తు,స్టీల్‌తో త్రిశులాన్ని తయారు చేశారు. హైదరాబాద్‌కు చెందిన దాత రాజ్ రమేష్ సింగ్ సహాయంతో దీనిని అక్కడ ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆలయ రాజగోపురం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.



# నేను మంత్రిని మాట్లాడుతున్నా.. మీ బిడ్డను చూసిపోండి

**చిన్నారి తల్లిదండ్రులకు ఫోన్ చేసిన జూపల్లి కృష్ణారావు**

**తల్లిండ్రులపై బెంగతో ఉన్న విద్యార్థిని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రి**

**గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ**

**కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12(జనంసాక్షి):**
కొల్లాపూర్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మెనూ అమలుపై విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందా అని మంత్రి అడిగారు. మా పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతోందని తల్లిదండ్రులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదిని సందర్శించారు. పర్యావరణం అంటే ఏంటని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్బోదించారు.అనంతరం అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని టిజిఈడబ్ల్యుఐడిసి డీఈ వెంకట్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. వెంటనే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా టీచర్లు కాంపౌండ్ వాల్, క్రీడా ప్రాంగణం, బాత్రూమ్ వసతులను మెరుగు పరచాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తో మాట్లాడి, డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా బాత్రూమ్ ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, కాంపౌండ్ వాల్‌కు నిధులు ఇప్పటికే మంజూరైన నేపథ్యంలో పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈకి ఆదేశాలు ఇచ్చారు.



**తల్లితండ్రుల మీద బెంగతో రోదించిన బాలికను ఓదార్చిన మంత్రి జూపల్లి**

నాగర్ కర్నూల్ మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బాలిక తల్లిదండ్రల మీద బెంగతో రోదిస్తూ మంత్రి కంటపడ్డారు. దీంతో మంత్రి ఆ చిన్నారిని వద్దకు వెళ్లి ఓదార్చి, బాగా చదవుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ధైర్యం చెప్పారు. వెంటనే బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయాన్ని మంత్రి వారికి వివరించారు. ప్రతీ శనివారం లేదా ఆదివారం స్కూల్ ను సందర్శించి మీ పాపతో రెండు గంటల పాటు గడిపి వెళ్లాలని కోరారు. పాఠశాలకు వచ్చి ఆ విద్యార్థిని చూసి వెళ్లాలని సూచించారు. పాపతో వారితో మాట్లాడించారు. మంత్రి నుంచి ఫోన్ రావడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఎర్ర సత్యం అన్న ఆశయాలను కొనసాగిద్దాం..

**– మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**

**జడ్చర్ల, ఆగస్టు 12 (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అన్న ఆశయాలను కొనసాగిద్దామని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అన్న వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో పలు చోట్ల నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాలకు ఎర్ర శేఖర్ హాజరై ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా జడ్చర్ల కొత్త బస్టాండ్ నుండి పాత బజార్ ఎర్ర సత్యం పాఠశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎర్ర శేఖర్ పాల్గొని అక్కడే పాఠశాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో సత్యమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యమన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని, ఆయన ఆశయ సాధనకు పాటుపడుద్దామని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రేణుక, పెంటయ్య, నాయకులు వెంకటరమణ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**మన ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో..**

మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యమన్న వర్ధంతి పురస్కరించుకొని మన ముదిరాజ్ మహాసభ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో పాత బజార్ ఎర్ర సత్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో సత్యమైన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యమైన సేవలను కొనియాడారు. మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్య క్షులు బత్తుల నర్సింలు, తాలూకా అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**మల్దకల్ ఆగస్టు12(జనంసాక్షి)**
మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్య కర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని అన్నారు. ఆదివారంమల్దకల్ మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా మండల కార్యశాల తీరంగా ర్యాలీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి గద్వాల జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి భారతీయుడు తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగరేయాలని ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలుశక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. పమాజీ సైనికులు,అమరవీరులు, మాతృ భూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల ప్రాబారి బలిగెర నల్లారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు పాల్వాయి రాముడు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డప్ప,మాజీ ప్రధాన కార్యదర్శులు రామ వెంకటేష్,దర్శల్లి,తిమ్మప్ప,బీ నరసింహులు,వాసురెడ్డి, కృష్ణారెడ్డి,బలరాం,వెంకటేశ్వర్ రెడ్డి,నాయకులు తదితర పాల్గొన్నారు.

